
# జీవనగమ్యం

## ఎమ్మార్వీ




“నమస్కారం శాస్త్రిగారూ!”

‘నమస్కారం బాబూ! కులాసానా?’ అని బదులిస్తుండగానే మరో పదిమంది వరకూ వచ్చి శాస్త్రిగారికి నమస్కారాలు చేస్తారు.

ఆ రోజు ఆకాశవాణి కేంద్రంలోని ఆర్టిస్టుల రూమ్ పెళ్ళివారిల్లులా వుంది. చిన్నా, పెద్దా నటీనటులు పదిహేను మంది వరకూ ఉన్నారు. ఆకాశవాణి అఖిల భారత స్థాయిలో నిర్వహించిన నాటకాల స్క్రిప్టుల పోటీలో ప్రథమ బహుమతి పొందిన ‘గమ్యం’ నాటకాన్ని ఈ కేంద్రం వారు ప్రొడ్యూస్ చేస్తున్నారు. చాలామంది సీనియర్ నటులతో పాటు ముగ్గురు, నలుగురు చిన్న నటులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. పది సంవత్సరాల విరామం తర్వాత ‘ఎ’ గ్రేడు ఆర్టిస్టు సీతారామశాస్త్రి గారు ఈ నాటకంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారు.

మూడు రోజుల రిహార్సల్సు తరువాత ఈ రోజు ఆఖరి సీను రికార్డింగ్ జరుగుతోంది. శాస్త్రిగారి కంఠం విని ఆయన అభిమానులుగా మారిన కొందరు వర్ధమాన నటులు ఆయన్ని చూడటానికి స్టుడియోకి వచ్చారు. డెబ్బై ఏళ్ళ వయసులో కూడా ఖంగుమనే కంఠంతో ఆయన మాట్లాడటం వారికి విశేషంగా తోచింది. ఏదైనా చిన్న పాట పాడాలన్నా నాటికలో చిన్న పోర్షను

## మిస్టరీ



కరిష్మాకపూర్ పెళ్ళి విషయం బాలీవుడ్‌లో పెద్ద మిస్టరీగా మారింది. కొందరేమో కరిష్మా అభిషేక్‌ను పెళ్ళి చేసుకోనుంది అంటుంటే, మరి కొందరు సంజయ్ కపూర్ చేసుకోబోతోంది. సంజయ్, కరిష్మాలకు ఎంగేజ్‌మెంట్ కూడా జరిగిందనే రూమర్స్ మరో పక్క వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కరిష్మా మాట్లాడ్డానికి కూడా నిరాకరిస్తుండటంతో అసలు విషయం తెలియడం లేదు. కరిష్మా ఇటీవల ఓ వారం పాటు అభిషేకాలు, పూజలు చేయించిందట. అభిషేక్ సైతం అసలు విషయాన్ని బయటపెట్టడంలేదు. మరో పక్క కరిష్మా కపూర్ ప్రస్తుత బాయ్ ఫ్రెండ్ సంజయ్‌కపూర్‌కు జూలైలో విడాకులు వస్తాయి. మరికొద్ది రోజుల్లో కరిష్మా పెళ్ళి జరగడం ఖాయం అని అంటున్నా వరుడు ఎవరు అనేది మాత్రం పెద్ద సస్పెన్స్‌గా తయారైంది.

చదవాలన్నా రకరకాల టాబ్లెట్లు వాడుతూ ఎంతో మంది అతి జాగ్రత్తలు తీసుకునే కుర్రకారు శాస్త్రిగారిని పలకరించినపుడు కంఠం జాగ్రత్తలో కేవలం మంచినీటిపైనే ఆధారపడతానని ఆయన చెప్పినప్పుడు ఆశ్చర్యపడ్డారు.

నాటక విభాగం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ పాండురంగారావు రూమ్‌లోకి వచ్చి శాస్త్రిగారిని విష్ చేసి అందరినీ స్టుడియో లోపలకు రమ్మని ఆహ్వానించారు. అందరూ పాదరక్షలు ఆ రూంలోనే వదిలి రికార్డింగ్ థియేటర్‌కు వెళ్ళారు. శాస్త్రిగారు ముందుగా డ్యూటీ రూంకి వెళ్ళి రామకృష్ణని విష్ చేసి రికార్డింగ్ అయ్యాక వచ్చి ఈ కవరు తీసుకుంటానని భద్రంగా వుంచమని ఒక కవరు ఇచ్చారు.

నాటకం స్క్రిప్టు ముందుగానే అందజేయడం వలన అందరూ స్క్రిప్ట్ బాగా చదివారు. నాటకం నిర్వాహకులు రామారావు మైక్‌లు పొజిషన్ చెక్ చేసి మరొక మాట నటీనటులకు సూచనలిచ్చి రికార్డింగ్ థియేటర్‌లోకి వెళ్ళారు.


నాటకం సారాంశంలోకి వెళ్తే మధ్యతరగతికి చెందిన కృష్ణారావు ఒక్కగానొక్క కొడుకు చక్రవర్తిని నానా ప్రయాసలూ పడి చదివిస్తే తనతో పాటు కంప్యూటర్స్ పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్న శైలజను ప్రేమించి పెళ్ళి చేసుకోవడానికి సంసిద్ధుడవుతాడు. ఇల్లరికం వస్తేనే పెళ్ళి చేస్తానని శైలజ తండ్రి శేషయ్య షరతు విధించడంతో అందమైన శైలజను, అమెరికాలో ఉద్యోగాన్ని వదులుకోలేక తనే సర్వస్వంగా బ్రతుకుతున్న తల్లిదండ్రుల్ని సునాయాసంగా విడిచి శైలజను పెళ్ళి చేసుకుని అమెరికా వెళ్ళిపోతాడు చక్రవర్తి. కొడుకు మీద బెంగతో రుక్మిణి మంచమెక్కి ఆరు మాసాలకే కన్ను మూస్తుంది. కన్నతల్లి అంత్యక్రియలకు రావడానికి లీవు దొరకలేదని కార్యక్రమాల్ని బాగా జరిపించమని డబ్బు పంపుతారు చక్రవర్తి. ఆత్మగౌరవం గల కృష్ణారావు ఆ డబ్బుని త్రిప్పి పంపుతాడు.

పదిహేను సంవత్సరాల తర్వాత కోట్లు సంపాదించిన చక్రవర్తి స్వదేశానికి వస్తాడు. పల్లెటూళ్ళో తన తండ్రిని "కష్టాలు పడవద్దు తనతో అమెరికా వచ్చేయ"మంటాడు. అయితే చక్రవర్తి కూతురు శారద "నేను తాతగారి వద్దే వుంటాను, తండ్రితో రాను" అంటుంది. ఏనాడూ తన మాట దాటని కూతురు తనని కాదన్నందుకు ఆగ్రహించి ఆమెపై చెయ్యి చేసుకుంటాడు. అనుకోని సంఘటనకు హతాశురాలైన శారద తండ్రిని చీదరించుకుంటుంది. కృష్ణారావే వారిద్దరినీ సఖ్యత పరుస్తాడు.

రికార్డింగ్ థియేటర్‌లో నుండి రామారావు ఇచ్చిన సిగ్నల్ అందుకుని కృష్ణారావు పాత్ర వహిస్తున్న శాస్త్రిగారు మైక్‌లో మాట్లాడటం ప్రారంభిస్తారు.

"చూడు చక్రవర్తీ! నువ్వు నిరంతరం పొగుడుతున్న అమెరికాలోని విశ్వవిద్యాలయాల కన్నా మన భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితమే వున్న నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో విదేశీయులు కూడా విద్యనభ్యసించారన్న సంగతి మరిచావా? ప్రపంచ దేశాలు కళ్ళు తెరవని స్థితిలో ఉన్నప్పుడు వారందరికీ నాగరికత నేర్పిన భూమి మన భరత భూమిరా. డాలర్లు..., డాలర్లు అంటూ రేయింబవళ్ళు యంత్రాల ముందు కూర్చుని సంపాదనే ధ్యేయంగా బ్రతుకుతున్న మీకు ఆప్యాయతలు, అనురాగాలు, మమతలు ఎలా తెలుస్తాయి. భగవంతుడు ప్రసాదించిన ఆక్సిజన్‌ను కూడా డబ్బు పెట్టి కొనుక్కుంటారు. ఈ పల్లెల్లో ఏ ప్రక్కకు వెళ్ళినా పచ్చని పొలాలు

**(22వ పేజీ చూడండి)**



మీ ఏ.సి.లకు మించిన చల్లగాలిని అందిస్తాయి. ఈ కొండా, కోనా రోజా ఇక్కడివారిని ఆప్యాయంగా పలకరిస్తాయి. కన్నతల్లి ఒడిలో లభించే చల్లదనం ఈ పల్లెగాలి తాకిడిలో వుంటుంది. ఆ కాంక్రీటు భవనాల్లో పలకరించే దిక్కులేక టి.వి. చూస్తూ నేను వుండలేను. మా తండ్రి ఇక్కడే పుట్టాడు, నేను ఇక్కడే పుట్టాను. కన్నతల్లి లాంటి ఈ పల్లెను విడిచిరాలేను. నా భరతమాతను విడిచి బ్రతకలేను. దయచేసి నన్ను బలవంతం పెట్టకు".

గంభీరంగా సాగిన ఆయన పలుకులు రికార్డింగ్ థియేటర్‌లో అందరినీ మెస్మరైజ్ చేశాయి.

తర్వాత మనవరాలి పాత్రధారిణి లక్ష్మి మైక్ ముందుకు వచ్చి "తాతయ్యా! నేను నిన్ను వదిలి వెళ్ళను తాతయ్యా! అక్కడ మా డాడీ మమ్మీ నాతో ఎక్కువ మాట్లాడరు తాతయ్యా! ఎంతసేపూ ఎక్కౌంట్‌లో ఎన్ని డాలర్లు ఉన్నాయి, ఎక్కడ ఏం కొనాలి అని తప్పితే కనీసం కడుపునిండా అన్నం తిన్నావా అని కూడా అడగరు తాతయ్యా. ఈ ఊళ్ళో అందరూ నన్ను ఎంతో ప్రేమగా చూస్తున్నారు. ఈ వాతావరణం నాకు బాగా నచ్చింది. నేను అమెరికా వెళ్ళను" అంటుంది.

"శారూ! నీ చదువు పాడవుతుంది. రామ్మా! మనం అమెరికా వెళ్ళిపోదాం" అంటాడు చక్రవర్తి. ఆమె రానని మొండికేయడంతో ఆమె చెంపమీద కొడ్తాడు చక్రవర్తి. ఈ లోగా కృష్ణారావు ఇద్దర్నీ అనునయిస్తాడు.

"చూడమ్మా శారదా! కొడుకు మీద అలవిమారిన ప్రేమ పెంచుకొని అతను దూరమైతే జీవితం ఎంత బాధాకరంగా ఉంటుందో నేను స్వయంగా అనుభవించాను. నా స్థితి పగవారికి కూడా రాకూడదని కోరుకుంటున్న నేను ఆ స్థితి నా కన్న కొడుక్కి వస్తే ఎలా తట్టుకోగలను. అందుకే చెప్తున్నాను, నువ్వు మీ నాన్నతో వెళ్ళు".

"ఊహూ... నేను వెళ్ళను. నీతోనే ఉంటాను తాతయ్యా!"

"శారదా! నా మీద ఏ మాత్రం గౌరవం వున్నా నువ్వు మీ నాన్నతో వెళ్ళాలి."

కట్ చెప్పారు రికార్డింగ్ థియేటర్‌లో నుండి రామారావు.

"శాస్త్రిగారూ! 'శారదా' అని గట్టిగా చెప్పి మరలా అనునయంగా మిగతా డైలాగ్ చెప్పండి".

## జీవనగమ్యం

(19వ పేజీ తరువాయి)

రామారావు సూచనకి తల ఊపి మరలా ఆ డైలాగ్‌ని ఎమోషనల్‌గా చెప్పారు శాస్త్రిగారు. అందరూ చప్పట్లు కొట్టి ఆయన్ని అభినందించారు. ఏ.సి. రూము అయినా శాస్త్రిగారికి చెమటలు కారిపోవడంతో తివాచీపై కూర్చుని గోడకు ఆనుకుని సేద తీరుతున్నారు. ఫైనల్‌గా తండ్రీ, కూతురు డైలాగులు రికార్డు చేస్తున్నారు. రెండు మూడు చోట్ల తడబడడంతో తిరిగి రిహార్సల్సు చేసి రికార్డు చేశారు. ఇది జరిగేసరికి పదిహేను నిముషాలు పట్టింది.

నువ్వు బాగా చేసావంటే, నువ్వు ఇంకా బాగా చేశావని ఒకర్నొకరు అభినందించుకున్నారు. యూనిట్ మొత్తం ఆనందంగా బయటకు వస్తుండగా గుర్తుకు వచ్చారు. వారికి శాస్త్రిగారు ఏమయ్యారని. లోపలకువచ్చి చూస్తే గోడకు ఆనుకుని కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయన రూపం కనిపించింది. రామారావు దగ్గరకు వెళ్ళి "శాస్త్రిగారూ! రండి, రికార్డింగ్ అయిపోయింది" అని ఆయన్ని భుజంపై తట్టగానే ఆయన కుడిప్రక్కకు ఒరిగిపోయారు. అందరూ ఆయన్ని సాయం పట్టి ఆర్టిస్టుల రూం దగ్గరకు తీసుకువచ్చారు. డాక్టర్‌కి

## స్త్రీల పరిస్థితి - నాడు నేడు

**వేద కాలం నాటి స్త్రీలు జీవించే పరిస్థితులు ఇవి :**

- వితంతు వివాహం శాస్త్ర సమ్మతం
- విద్యకి పూర్తి అవకాశం
- మూఢ విశ్వాసాలు ఆనాడు లేవు
- పురుషునితో సమాన ప్రాతినిధ్యం
- దైనందిన విషయాలు మొదలుకుని, ఆధ్యాత్మిక విషయాల దాకా పురుషులతో సమాన అవకాశం
- వివాహాలలో పూర్తి స్వేచ్ఛ
- సతీ సహగమనం అస్సలు లేదు
- ఆస్తిలో పురుషులతో పాటు సమాన హక్కులు
- స్త్రీల పట్ల అత్యాచారాలు, హింస, అన్యాయం కనబడవు
- ఉత్తమ శ్రేణి పౌరులు
- అత్తింట చావులు, బాధలు కానరావు
- కట్న కానుకల ప్రసక్తి లేదు

**ఈనాడు సామాజిక పరంగా, లేదా మతపరంగా తరచి చూస్తే, స్త్రీల గతి ఇలా ఉన్నది:**


- వితంతు వివాహంకి ఇంకా మతపరంగా అడ్డంకులు
- పై స్థాయి విద్యకి మనస్ఫూర్తిగా తల్లిదండ్రులు అంగీకరించడం లేదు
- మూఢ విశ్వాసాలకి మొదటి బానిస
- ఇంకా సమాన ప్రాతినిధ్యం కొరకు పోరాటం సాగుతూనే ఉంది
- అన్ని విషయాలలోనూ, పురుషులదే పైచేయి
- వివాహాలకి తగినంత స్వేచ్ఛ లేదు. తల్లిదండ్రులు చూసిన సంబంధమే చేసుకోవాలి
- ఇంకా అక్కడా అక్కడా సతీ సహగమనం జరుగుతూనే వుంది
- కోర్టుల్లో, సమాన హక్కులు, ఆస్తి ఉన్నా, వాస్తవానికి లేనట్టే. ప్రతి స్త్రీ కోర్టుని ఆశ్రయించలేదు కదా!
- స్త్రీల పట్ల అనేక రకాల హింసలు యథేచ్ఛగా ప్రతి నిముషం సాగుతూనే ఉన్నాయి
- ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించ బడుతున్నారు
- అత్తింట చావులు సర్వ సామాన్యం
- కట్నం దండిగా ఇస్తేగానీ వివాహం గగనకుసుమం.

స్థూలంగా ఇదీ నేటి స్త్రీల గతి.

స్వతంత్రం వచ్చి ఐదు దశాబ్దాలు గడిచినా, గాంధీ మహాత్ముడు, తిలక్, ఎం.ఎన్.రాయ్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, ఇందిరాగాంధీ వంటి మహామహులు చేసింది స్వల్పం అనే చెప్పాలి. స్త్రీ అభ్యున్నతి సాధించాలంటే ఈ సంస్కారవంతులు చాలరు కాబోలు!

- జి. లక్ష్మమ్మ

# తుక్కులో స్టాలిన్ విగ్రహం !



స్నానాల గదులలో అమర్చే సాధనాలని తయారుచేసే ఒక సంస్థ సేకరించిన తుక్కులో ఆశ్చర్యకరంగా మూడడుగుల మూడంగుళాల ఎత్తు ఉన్న రష్యా కమ్యూనిస్టు నియంత జోసెఫ్ స్టాలిన్ ఇత్తడి విగ్రహం బయటపడింది. పంజాబ్‌లోని మొహాలీలో పనికిరాని లోహపు వస్తువులని తుక్కు కింద కొని వాటిని కరిగించి స్నానపు గదులలో అమర్చే కొళాయిలు, గొట్టాలు మొదలైన వాటిని తయారుచేసే సంస్థకి ఈ విగ్రహం రష్యా నుంచి దుబాయి మీదుగా వచ్చి చేరింది. "చరిత్రకి సంబంధించిన ఈ అరుదైన వస్తువుని ప్రజలు చూడటానికి ఇష్టపడినంతకాలం దానిని ఉంచుతాము. మాకు సంబంధించినంత వరకూ అది మిగతా వాటి లాగే ఒక ఇత్తడి వస్తువే. ప్రజలలో స్టాలిన్‌పై ఆసక్తి పెరుగుతున్నందువల్ల కొంతకాలం పాటు దానికి అలాగే ఉంచుతాము. 198 కిలో గ్రాముల బరువు గల ఈ ఇత్తడి విగ్రహాన్ని తాము 18 వేల రూపాయలకి కొన్నామని, మొదట అది స్టాలిన్ విగ్రహం అనుకోలేదని, ఒక మిత్రుడు ఆ విషయం చెప్పిన తరువాత దానిని విడిగా తీసి పెట్టాము" అని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రీత్‌పాల్ సింగ్ అన్నారు.

స్టాలిన్ విగ్రహంతో పాటు పక్కన నిలబడి ఉన్న ప్రీత్‌పాల్ సింగ్‌ని కూడా బొమ్మలో చూడవచ్చు.

✻

ఫోన్ చేయగానే ఆయన వచ్చి చూసి శాస్త్రిగారు తుదిశ్వాస విడిచి పావుగంటయ్యిందని చెప్పారు.

'గమ్యం' నాటకం రికార్డింగ్ చాలా బాగా జరిగిందని ఈసారి కూడా తమ కేంద్రానికే బహుమతి వస్తుందని ఆనందించిన డ్రామా విభాగం యావత్తూ శాస్త్రిగారి మరణంతో శోకసముద్రంలో మునిగిపోయింది. హఠాత్తుగా రామకృష్ణకు గుర్తుకు వచ్చింది శాస్త్రిగారు తనకు కవరు ఇచ్చిన సంగతి. తీరా చూస్తే అది స్టేషన్ డైరెక్టర్‌ని అడ్రస్ చేస్తూ ఇచ్చిన కవర్.

అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్ సుమన్ కవర్ ఓపెన్ చేశారు.

"శ్రీయుత స్టేషన్ డైరెక్టరుగార్కి,

నమస్కారములు. నా పేరు శ్రీపాద సీతారామశాస్త్రి. మీ స్టేషన్‌లో 'ఏ' గ్రేడ్ ఆర్టిస్టుని. నా ఒక్కగానొక్క కుమారుడు సుబ్రహ్మణ్య శాస్త్రి హైద్రాబాద్‌లో ఉద్యోగం చేస్తుండేవాడు. ఒకరోజు కూరగాయల కోసం బజారుకు వెళ్ళిన నా కుమారుడ్ని అయోధ్య గొడవల్లో జరిగిన అల్లర్లలో దారుణంగా చంపేశారు. నా కుమారుడు ఏ పార్టీకి చెందని వ్యక్తి అయినప్పటికీ ఈ గడ్డపై పుట్టినవారే మా వాడ్ని పొట్టన పెట్టుకున్నారు. కోడల్ని, మనవడ్ని నా దగ్గరకు తీసుకువచ్చి వారి మంచి చెడ్డలు చూస్తున్నాను. డిగ్రీ పాసయ్యి కొద్దిపాటి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన నా మనవడు సూర్య-నారాయణ శాస్త్రి ఒక ప్రైవేటు సెంటర్‌లో పనిచేస్తూ మమ్మల్ని పోషిస్తున్నాడు. ఎల్లుండే వాడికి హైద్రాబాద్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో ఇంటర్వ్యూ వుంది.

ఏదో ఒక విధంగా నా మనవడికి సాయపడాలన్న ఆలోచనతో పాండురంగారావు గారిని కలిసి 'ఏదైనా నాటకం వుంటే చెప్పండి వస్తాను 'అన్నాను. ఆయన సంతోషంగా అంగీకరించారు. వారి సహృదయతకు నా కృతజ్ఞతలు. నేను ఏ ఉద్యోగమూ చేయలేదు. అందువలన పెన్షన్ అందుకోవడంలేదు. స్వాతంత్రోద్యమంలో రెండుసార్లు జైలుకెళ్ళాను. సమరయోధుల పించను వస్తుంది, రైల్వే ఫస్టుక్లాసు పాసు ఇస్తారు, దరఖాస్తు చేయమని స్నేహితులు సలహా ఇచ్చారు. మాతృభూమి ఋణం తీర్చుకోవడానికి జైలుకెళ్ళామేగానీ పొలాలూ, పెన్షన్లూ, పాసుల కోసం కాదని తిరస్కరించాను.

ప్రస్తుత నా దేహ స్థితి అనుకూలించక పోతున్నా, నా మనవడి జీవన గమ్యం ప్రారంభానికి నా వంతు సహకరించాలని గాఢంగా ప్రయత్నించాను. ఈ ఆకాశవాణి కేంద్రంలో మహామహులందరితో నాటకాలలో పాల్గొన్నాను. టీ.వి. ఛానళ్ళు పెరిగాకే ఆకాశవాణికి ప్రజాదరణ తగ్గింది. అయినా ప్రభుత్వంవారు ఎందరో కళాకారులను, కవులను, మేధావులను, సాంఘిక సేవా కార్యకర్తలను స్టేషన్‌కు రప్పించి వారికి పారితోషికాలను అందిస్తున్నారు.

నేను తమరిని కోరుకునేది ఒకటే. ఈ నాటకంలో నేను పాల్గొనడం వలన లభించే పారితోషికాన్ని నా మనవడికి అందజేయండి. మీరు విశాల హృదయంతో ఆలోచించి మానవత్వంతో ఈ నా విన్నపాన్ని పరిశీలిస్తే అభ్యంతరాలు దూది పింజల్లా తేలిపోతాయి.

మరొక ముఖ్య విషయం, జరగరానిది జరిగితే నా మనవడు ఇంటర్వ్యూ మానేస్తాడేమోనని నా భయం. అతను ఇంటర్వ్యూకి వెళ్తేనే నేను సంతోషిస్తానని రామకృష్ణ ద్వారా చెప్పవలెను. నా అభిమాన పాత్రమైన ఆకాశవాణి నాకు తల్లితో సమానం. మిత్రులందరికీ నా అభినందనలు. ఈ నాటకానికి తప్పక బహుమతి వస్తుంది.

శెలవ్...

మీ శ్రీపాద సీతారామశాస్త్రి".

❋

